# చర్య - ప్రతిచర్య - అన్నపూర్ణ

సుబ్రహ్మణ్యం గారికి చిత్రమైన సమస్య ఎదురైంది. చాలా విచిత్రమైన సమస్య ఆయనది. ఆయనకి సమస్యలు కొత్త కాదు. ఆరవై ఏండ్ల జీవితం ఆయనది. సర్వీసులో వుండగా చాలా సమస్యలొచ్చాయి. ముక్కు మూసుకుని కొన్ని, రెక్కలు పైకెత్తి మరికొన్ని అధిగమించారాయన. ఈసారి ఎదురైన సమస్య మాత్రం భిన్నమైంది. విభిన్నమైంది కూడా!!

ఆయనకి సమస్యగా పరిణమించినది కేవలం ఓ కుక్క! విడ్డూరంగా లేదూ!!

మణ్యం గారికి కొన్ని నమ్మకాలున్నై. చెట్లు జీవితాలకి పచ్చదనం ఇచ్చే తొలి డాక్టర్లని గాఢంగా నమ్మినవాడాయన. అందువలన ఆయన రిటైరై నాక చాలా హాయిగా- ప్రశాంతంగా- ఆరోగ్యవంతంగా శేషజీవితం గడపాలని, నగర కాలుష్యానికి దూరంగా అరవై కిలోమీటర్లవతల పల్లె వాతావరణంకి ఏమాత్రం తీసిపోని చోట, తపస్సుకి అనువైన వాతావరణం లాంటిది ఎంచుకుని పర్ణశాల లాంటి కుటీరం నిర్మించుకున్నారు- ఉత్తరం ఫేసింగ్‌తో.

రకరకాల పూలమొక్కల్ని నాటేరు ఆవరణలో. పెరడులో కూరల పాదుల్ని వేశారు. ఫల వృక్షాల అంట్లు సేకరించి తూర్పు పడమర దెసల్లో నాటేరు. నిర్మాణ కాలంలోనే ఆయన వెంట ఓ కుక్కపిల్ల తోకాడించుకుంటూ తిరిగింది. దానిని నిర్లక్ష్యం చేశాడాయన.

పైగా ఆయన విస్పంతు. పూల మొక్కల్ని ఆడపిల్లలుగా, ఫలవృక్షాల్ని మగ సంతతిగా భావిస్తారు. ఆయన పాదుల్లోకి నీరు వొంపలేదు, తమ ఆత్మీయతని పోశాడు.

ఆయనకి అంతటి అభిమాన పాత్రమైన ఆ ప్రాంగణంలో ఆయన నిర్లక్ష్యం చేసిన కుక్కపిల్ల పెరిగి ఓ రౌడీ కుక్కగా మారి సంప్రాప్తమైంది ఆయన పాలిట. కొరుకుడు పడని సమస్యగా పరిణమించింది.

అదెలాగో చెప్తా!

ఆయన మనుషుల్లా ప్రేమించే కూర పాదుల మీద, ఫలవృక్షాల మొదళ్ళలో, పూల మొక్కల శాఖల్లో తెల్లారేటప్పటికి కాలకృత్యాల్ని తీర్చుకోవటం ప్రారంభించింది కుక్క.

కాసింత కళాత్మకంగా, అద్దంలా కనిపించిన చోటల్లా అది తన దురహంకారం ప్రదర్శించడం ప్రారంభించింది.

తత్ఫలితంగా ముందు ఎత్తిపోతల కార్యక్రమం ప్రారంభించాడాయన. తలారా స్నానాలకి పడిశం, జలుబు స్థిరనివాసం చేశాయి. ఫలితం మాత్రం శూన్యం. గ్రహించిన డాగ్‌గారు తన నిరంతర ఆగడాన్ని మరింత శ్రుతిమించేలా చేశారు. ఎక్కడో మాంసం ముట్టి ఇక్కడ కక్కడం ప్రారంభించేరు.

ఇలా కాదనుకుని రూటు మార్చేరు. కాసింత అదిలిస్తే అది రూటు మార్చుకుంటుందని తల పోసేరు. రూటు మార్చుకోలేదు. కాని పెద్ద కేటుగాడిలా మారింది. 'పోవోయ్ కోన్ కిస్కా! నీలాటి వారినెందరినో చూశా'నని తన భౌ... భౌ... భాషలో సెలవిచ్చి, భీషణ హుతాశన కీలయనంగ లేచి ముందరి కాళ్ళ మీద, కనుదోయి హెచ్చించ సాగింది. జన్మతః వీరసం ఆపైన జవసత్వాలలో నీరసంతో బేజారెత్తాడాయన.

వేగలేకపోతున్నాడు. అలాగని దాని ఆగడాన్ని హర్షించలేకపోతున్నాడు. ఎలా వదిలించుకోవాలా యని తీవ్ర స్థాయిలో ఆలోచన చేసి అన్వేషణ ప్రారంభించేడు. ముక్కితే మూలుగు తప్పదని అన్వేషించగా... చించగా... చించగా ఓ దారం దొరికింది. ఆ దారం ఓ డాగ్ సెల్లరు + ట్రైనరు. ఈ మధ్యనే కూసు విద్య ప్రారంభించిన యువకుడు.

జనమేజయుడు భారతం విన్నంత శ్రద్ధగా విని, పిదప శుష్కప్రియం నిజాయితీగా వివరించేడు. శూన్యహస్తాలు చూపించేడు.

"సారీ సర్...! ఊరకుక్కల సంగతి, జాతి కుక్కల సంగతి నాకు తెలియదు. సంకరజాతి కుక్కల గురించి మాత్రమే తెల్సు" అని నిజాయితీ ధోవతి ఊడదీశాడు.

ఆశ లొస్సు పోయింది.

నిరాశ బుస్సుమని పొంగింది.

ఊరుకుంటే నీరుడు కాడని వినికిడి. ఆ బాపతు వారే మణ్యంగారు. మళ్ళా ఆలోచన మధించి ఆచరణ ద్వితీయ కక్షలోకి ప్రవేశించాడు. అందులో భాగంగా ముకుందరావుగారిని కలిసేడు.

ముకుందరావు గారింట్లో ఓ కుక్క ఉంది. వారిని కలిసి సలహా అడిగేడు మణ్యంగారు. అందుకాయన "నాకు కుక్కలంటే మహా ఎలర్జీ. వాటి విషయం నాకేమీ తెలియవు. మా అబ్బాయి దామూనడగండ"ని డైరెక్టు చేశాడాయన.

మణ్యంగారు దామోదరం డైరెక్షనులోకి నడిచేరు.

"సింపుల్! వెరీ సింపుల్ అంకుల్. చాలా చిన్న విషయం, ఇంత వర్రీ కావల్సిన పనిలేదు. ముందు మీ ఆవరణ ఖరాబు చేస్తున్న కుక్క సెక్సు ఏవిటో తెల్సుకోండి. దానికి ఆపోజిట్ సెక్సుని తెచ్చి కాంపౌండు బైట కట్టేయండి. ఆపోజిట్ సెక్సుని చూస్తే చొంగ కార్చడంతోనూ, గాడిద కావటం లోనూ మనకి కుక్కలకి ఆట్టే తేడా లేదు" కుక్కల శాస్త్రం కంఠతాపట్టిన ప్రొఫెసరులా చెప్పాడు ప్రబుద్ధుడు ఒళ్ళో కుక్కపిల్ల మూతి మీద ముద్దిచ్చుకుంటూ.

నిజమేననిపించింది మణ్యం గారికి. ఈ మాత్రం తట్టనందుకు ఆయన బుద్ధి సిగ్గు పడింది కూడా! ఏదైనా క్లూ దొరికితే హుటాహుటిన పరిగెట్టడం సామాన్యుల 'జీవలక్షణం'. ఆయనా ఆ ఆచారం తప్పదల్చుకోలేదు. కుక్క గారి సెక్సు ఏమిటో కనిపెట్టడమే యిక తన జీవితపు ఏకైక లక్ష్యంగా భావించాడాయన. దానికో మార్గం ఎంచుకున్నారు. పెరటివైపు కిటికీ దగ్గర స్టూలు వేసి ఇల్లాలు చంద్రావతి దేవిని ఆశీనురాల్ని చేశాడు. వేరే గత్యంతరం లేకనే సుమా! విషయం యావత్తు బోధ చేశాడు (చెవిలోనే సుమా!) ఆవిడకి డ్యూటీ అప్పగించేడు. ముఖ భాగంలో తనంకితమైనాడు- అదే రీతిలో.

ఎట్టకేలకు మూడు రోజుల నిరీక్షణానంతరం కుక్కగారి సెక్సు తెల్సింది. ఖచ్చితంగా కుక్కారావు. ఆయన ఆనందం చెప్పనలవిగానంతైంది. తలమీద పడవలసిన తాటిపండు భుజం పక్కగా దూసుకుపోయి నేలని తాకితే తన అదృష్టానికి ఎంత సంబరపడ్డారో... అంతకు రెట్టింపు పొంగిపోయాడు మణ్యంగారు. చిన్నతనంలో చిరుజల్లులో గంతులు వేసినంత ఆనందం పొందాడు.

ఇక ఆలస్యం చేయలేదు. వేట ప్రారంభించేడు. రోడ్లు, సందులు, గొందులు సర్వే ప్రారంభించేడు. పాపం!! కూతురుంటే వరాన్వేషణలో కూడా ఇంత టెన్షన్ పడేవాడు కాదేమో! ఇజ్జు... ఇజ్జు... అని ఈయన పిలిస్తే దగ్గరకి వేంచేసిన కుక్కలు రిక్తహస్తాలు చూసి తోకలెత్తి మొరిగి వెళ్ళిపోయాయి.

అప్పుడు గ్రహించారాయన. తన ప్రయత్నం సాధారణ విషయం కాదని, తన ఈ ప్రయత్నంలో ముఖ్యలోపం కూడా అర్థమైంది. "జీవుల్ని ఆదేశిస్తున్న ప్రాథమిక సూత్రం" మరచిపోయానని, కాసులుంటే కాపురుషులు కూడా కళాకారులుగా గుర్తించబడే కాలం కదా యిది అని. చేతులు జాపటంలోనే డాక్టరేట్ పొందటం కాదు. చేయి జార్చటంలో కూడా డాక్టరేట్ వుండాలనిన్నూ. ఆ




వెంటనే అరడజను డాగ్ బిస్కట్ల పాకెట్లు కొన్నాడు. రెట్టించిన ఉత్సాహంతో మళ్ళీ రోడ్డు మీద పడ్డాడు. యిజ్జా... యిజ్జా... పునశ్చరణ చేస్తూ, బిస్కట్ల చేతిని విన్యాసాలు చేయిస్తూ...

ఇంకా ఘడియ రాలేదు కాబోలు కుక్క రాలేదు. బిస్కట్లేమో అయిపోయాయి. ఐనా, విక్రమార్కుడు పుట్టిన దేశంలో పుట్టాడు కదా! పట్టుదల ఎక్కడికి పోతుంది? పరిభ్రమణ సూత్రం తీవ్రతరం చేశాడు. ఫలితంగా పరివ్రాజకావతారం వచ్చింది. వస్తే మంచిది కాని ఎట్టకేలకి కృషి సఫలమైంది. ఎంచక్కా నల్లని కుక్కపిల్ల– రౌడీ కుక్క యీడుకి సరైన జోడీయైనది దొరికింది.

ఆ పూట ఆయన ఆనందానికి అవధులు లేవు. దానికి బిస్కట్లు ఎర వేసి మూపు మీద రాసి రాసీ కాకా పట్టినట్టు ఎలాగైనా దానిని యింటికి తీసుకురావటానికి సరిగ్గా వారం పట్టింది.

ఆ తర్వాత–

మరో రెండు రోజులకి దాని మెడలో తాడు వేయగలిగేడాయన. కాంపౌండు ఫెన్సింగు కావల నిద్రగన్నేరు చెట్టుకి దాన్ని బంధించాడు.

అలా ప్రథమాంకం పూర్తయింది.


రెండు రోజులు జరిగాయి. ఆయన ఆశయం నిష్ఫలమైంది. ఆయన శ్రమ వమ్మయింది.

మేల్ డాగ్ క్రమం తప్పకుండా వస్తున్నారు. తమ కాలకృత్యాలు యథారీతిలో తీర్చుకుంటున్నారు. తను మెచ్చిన చోట, నచ్చిన రీతిలో. ఫిమేల్ డాగ్ వంక మాత్రం వారి చూపు పడలేదు. మరి వారి కేమన్నా ప్రాకృత ధర్మాలు తెల్పునో... ప్రకృతిపై వెరపో మనకి తెలియదు. మణ్యం గారికి అంతకన్నా తెలియదు.

నిరీక్షణలో కాలభంగమైంది; కార్యభంగం కూడా అయింది. సమస్య మళ్ళా కొలంబస్ సూత్రాన్నే వర్ణించింది.

చూపూ పోయే... మూపు మిగిలే వీపు మీద అన్నాడట వెనకటికో పెద్దాయన. ఆ తంతే అయింది. మణ్యం గారికి అలవాటు పడ్డ ఆడకుక్క వేళకి బిస్కట్లు వేయకపోతే కర్ణకఠోర రాగాలాపనలతో వీధిని అదరగొట్టి దారినపోయే వారి దగ్గర సానుభూతి పవనాల్ని పంచుకుంటున్నది. ఒకరిద్దరు తెల్పిన వారు మణ్యంగారిని మందలించారు కూడా. ఎందుకయ్యా దాన్నిలా హింసిస్తున్నావంటూ. ఫిమేల్ డాగ్ గారికి ఫ్రీడమ్ ప్రసాదించారు మణ్యంగారు మెడతాడు వూడదీసి.

ఈయన కాస్తంత ఫ్రీగా ఊపిరి పీల్చుకున్నారు.




బంధనం సడలించినంత మాత్రాన వదిలిపోయేదా ఆ బంధం? గుమ్మం ముందే నిలిచి హక్కుల పోరాటం ప్రారంభించింది అది. ఆయన పాలిట సమస్య యిప్పుడు ద్వి విధాన ద్విపాత్రాభినయం చేస్తున్నది. అసలు + కొసరు సూత్రం కరక్టేనని రుజువు చేస్తూ.

సరి!

మళ్ళీ ఎంక్వయిరీ!

ఎంక్వయిరీలో ఓ సలహా వచ్చింది.. 'దండం దశగుణం భవేత్' అని.

పాతాళభైరవి పాతికసార్లు చూసినా 'సాహసం సేయరా డింభక' సమయానికి గుర్తురానందుకు తనని తాను నిందించుకుని ఆచరణ కార్యక్రమంకు అక్షరాభ్యాసంగా, ప్రస్తుత పాలనా విధానంలా 'కర్ర దగ్గరికి మనిషి' ఆదర్శంగా తీసుకుని, వెంటనే దుడ్డుకర్రని దుద్దుపోసి కొనుక్కువచ్చారు.

శుభముహూర్తం నిర్ణయించుకున్నారు- మర్నాడే. ఆ రాత్రి టెన్షన్ తలనుంచీ కాళ్ళదాకా కారింది. వేకువ వచ్చింది. ముహూర్తబలమా? మజాకావా?

ఆనందంగా అరమోడ్పు కన్నులతో కాలెత్తి సార పిండెమీద మూత్ర విసర్జన చేస్తున్న కుక్కగారి నడ్డిమీద దుడ్డుకర్రతో ఒకటిచ్చారు మణ్యంగారు.

రసభంగంతో తిక్కరేగింది దానికి. ఎంచక్కా ఆయన పిక్క అందుకుంది అది. దాని కసికి తార్కాణంగా కండ వూడివచ్చింది. జీవితంలో ఫస్ట్‌టైం తన రక్తం తన కళ్ళజూసుకున్నాడు కాల భైరవ బాధాదష్టుడైన మణ్యంగారు.

'నా జోలికి వస్తే జాగ్రత్త! నా ఆనందం హరించే ఏ చర్యకు పూనినా నాకు తిక్క రేగుతుందన్న' చందాన- ఓ లుక్ వేసి సింహంలా కదిలిందా గ్రామసింహం.

అప్పటికే ఓలమ్మో అంటూ అరచి కూలబడిపోయాడాయన. చంద్రావతమ్మగారు లబో దిబోలాడింది. కాసేపటికి ఇల్లాలి సాయంతో ఆస్పత్రికి వెళ్ళారు మణ్యంగారు. డాక్టరుబాబు అలవాటుగా 'పరీక్షలు' రాసి- బాగుండదులెమ్మని తమాయించుకుని ముప్పైరెండు ఇంజక్షన్ల స్కీంతో సరిపెడదామనుకున్నారు.

బొడ్డుచుట్టుతా ఇంజక్షన్లు చేయాలన్నారు. పిచ్చి కుక్క కాదుగా అన్నారు అమాయకంగా మణ్యం గారు. వారు- చదువు'కొన్నది' నువ్వా? నేనా? అన్నట్టు చూసి, తన అనుభవాన్ని నవ్వులా ఫెళఫెళ లాడించి, "అనవసరం! కుక్క కరిస్తే ముప్పైరెండు యిండీసన్లు పొడవాల్సింది! అదిగదంతే" అని తెల విచ్చారు.

బేజారైనారు మణ్యంగారు.

భర్త రెక్కచ్చుకుని అవతలికి లాక్కెళ్ళింది చంద్రావతమ్మగారు. "ఇంకా నయం! యింజక్షన్లు చాల న్నాడు. ఒప్పేసుకోండి. కాసింత సేపాగితే ఆపరేషను చేయాలంటే ఆర్థికంగా ఛస్తాం!" అని గుసగుసలాడింది.

విప్లవకంటే వుప్ప బెటర్! నగ్నసత్యం గ్రహించి తలవూపేరు ఆయన.

ఆ తర్వాత ముప్పైరోజుల పాటు క్యాలండరు చూడనవసరం లేకపోయింది ఆయనకి. ముందుగా నిర్ణయం కాని ఆస్పత్రి ఖర్చులెక్కలతో, రెండోది మొక్కలమీదనుంచి దృష్టి మరల్చుకుని బాటమీద నిలిపిన కుక్కగారి కాలకృత్యాల కుప్పలతో.

ఎట్టకేలకు ఖర్చు ఎంత అభివృద్ధియైతేనేం వుందు మానింది ఆయనకి. చీపురుకట్ట- తట్టతో డ్యూటీలో దిగిపోయాడాయన. ఏదో సామెతలా అయిపోయింది ఆయన బతుకు. తీసేది తీస్తుంటే వేసేది వేసి లెక్క పూడుస్తున్నది కుక్కగారు.

జీవితంలో చాలాసార్లు వైరాగ్యం అంచులదాకా వెళ్ళారాయన. ఈసారి విరక్తిపాలైనారు. ముక్కు మూసుకోనూ లేకపోయాడు. చేతులెత్తి నిలబడలేని ద్వైదీభావ స్థితికి చేరాడు. "ఇక లాభం లేదు చంద్రావతి. ఈ కొంప అమ్ముకుని పోదాం" అన్నారు ఇల్లాలితో నిస్త్రాణగా మెట్లమీద కూలబడి ఓ రోజు.

ఆదే శ్రేయస్కరం అనిపించింది ఆవిడకి కూడా. ఆయన రెక్క అందివ్వచ్చుకుని బాత్రూంలోకి తీసుకువెళ్ళి తలారా స్నానం చేయించింది. ఆ తర్వాత సాంబ్రాణీ ధూపం వేసింది కూడా!

(ఆయనకి వాసన పోవడానికా?)

ఇంతలో పోస్టు వచ్చింది- రిజిస్టర్డు కవరు. సంతకంచేసి అందుకున్నారాయన. లాయరు నోటీసది. ఇప్పించింది సుబ్రహ్మణ్యంగారి చెల్లెలి కొడుకు దేవుడమ్మ.

అదో వ్యథ సుబ్రహ్మణ్యంగారికి. మంచికి పోతే చెడు ఎదురవుతుందని సామెత. అక్షరాలా నిజమైంది ఆయన విషయంలో.

సుబ్రహ్మణ్యంగారి చెల్లెలు సంసారం చాలా బీదది. పైగా బహు సంతానం. సస్తులే వాళ్ళ జీవితపు ఆస్తులు. చెల్లెలి పెద్ద కొడుకే ఈ దేవుడమ్మ. అతగాడికి చదివించి పైకి తెచ్చి, ఉద్యోగం ఇప్పించి ఆ సంసారంకి ఆసరా చేదామనుకున్నారాయన. చంద్రావతమ్మ కాదనలేదు.

అతగాడిని తీసుకువచ్చి ఫస్టుఫారంలో జాయిన్ చేశారు. విత్తు ఒకటైతే చెట్టు మరొకటి మొలకెత్తుతుందా? దేవుడమ్మ తండ్రిని పుణికి పుచ్చుకున్నాడు. జులాయి బుద్ధి. బడి ఎగ్గొట్టి తిరిగేవాడు. ఎలాగోలా టెంత్‌దాకా వచ్చేడు. ఆపైన చదువు ఎక్కలేదు. చెప్పిన మాటా వినలేదు. చివరికి చెప్పా పెట్టకుండా పారిపోయాడు. వాస్తవం చెప్పాలంటే మణ్యంగారు వెన్నతో సాకేరు అతన్ని.

ఇన్నాళ్ళకి- ఐదేళ్ళ తర్వాత మొన్న ఈ మధ్య తిరిగివచ్చాడు. తన యీ పతనానికి కారణం మణ్యంగారేనంటూ అభియోగం మోపేడు. అతని వాదన వినండి.

"నా జీవితం వెన్నలా సాగడానికి ఏం చేశారు మీరు? ఏదో వుద్ధరించేవారిలా తీసుకువచ్చారు. ఇంట్లో పనిమనిషిగా వాడుకున్నారు. ఎంగిలి మెతుకులు విదిలించారు. సెకండ్ హ్యాండ్ పుస్తకాలు కొనియిచ్చేరు. మీ చొక్కాలు సైజుచేసి ఇచ్చారు. మీ బాధ్యత అయిపోయిందనుకున్నారు. బంధుకోటిలో మహానుభావుల్లా కీర్తి మూటగట్టుకున్నారు. ఈ కీర్తికాముకతకి నన్ను బలిచేశారు.

అంతేగాని- ఏనాడైనా దగ్గరుండి చదివించారా? ఏ విషయమైనా విడమరచి చెప్పారా? అసలు నాకు స్వేచ్ఛ నిచ్చారా? ఆంక్షల పంజరంలో బంధించారు. నా ఆసక్తిని-ఆశల్ని మీ కర్కశ నిర్ణయాలతో అణచివేశారు. అన్నం వేసినంతమాత్రాన ఆలనా కాదు, గుడ్డ యిచ్చినంత మాత్రాన పాలనా కాదు. ఓ విధంగా చెప్పాలంటే అది గొడ్డుమోతుతనం. మెత్తగా కనిపించే కర్కశత్వం. ఓ ప్రేమ లేదు- వంకలు వెదకడం మినహా. ఆప్యాయత లేదు మీలో.... ఆర్థికతనవు నిచ్చెనమీద అగ్రభాగాన నిలిచి హుకుం జారీచేయడం మినహా. అభిమానం అంతకన్నా లేదు- ఉద్ధరిస్తున్నాం అన్న అహం తప్ప!

అందుకే నా దారి మళ్ళింది. స్వేచ్ఛ కోసం వెంపర్లాడాను. ప్రేమకోసం పరితపించాను. అభిమానం కోసం అల్లార్చుకుపోయాను. నా వాళ్ళందరికీ దూరంచేసి- నన్ను వంటరివాడిని చేశారు. ఆర్తితో

(తరువాయి 75వ పేజీలో)

ఒక్కసారిగా దుఃఖం ముంచుకొచ్చింది. వెక్కి వెక్కి ఏడ్వసాగాను. అతనికి ఏమని చెప్పాలో, ఎలా చెప్పాలో నాకు అర్థం కాలేదు.

నేను అలా వెక్కి వెక్కి ఏడ్వడం చూసి అతను కూడా సందిగ్ధంలో పడ్డాడు. కాని వెంటనే నేను సంభాళించుకున్నాను. నవ్వడానికి ప్రయత్నిస్తూ అన్నాను- 'కావాలనే నేను హస్తినాపురం విడిచి వచ్చేశాను'.

'కావాలని, ఇంత దూరమా?'

'ఆ, ఔను!'

'ఎందుకు? దేనికోసం?'

భుజంపై పడుకొని ఉన్న పురువైపు చూసి అన్నాను- 'పెద తండ్రికి, తమ్ముని కుమారుణ్ణి చూపించుదామని. మీరు ఎలాగూ ఇతన్ని చూడ్డానికి హస్తినాపురం రాలేదు కదా! అందుకే నేనే స్వయంగా మీ కుల- దీపకుని చూపించడానికి ఎందుకు రాకూడదని వచ్చాను.

నా ఈ భావావేశం కారణంగా మా ఇద్దరి మధ్య ఉన్న ఆ సందిగ్ధ అవస్థ తొలగిపోయింది.

యతి నా దగ్గరగా వచ్చి అడిగాడు- 'ఇతను మా యయాతి కుమారుడా?'

నేను దించిన తలఊపుతూ జవాబిచ్చాను- 'ఔను'. యతి పురుకు దగ్గరగా వచ్చి 'పురు' మేల్కొని ఉన్నాడో, నిదురిస్తున్నాడో చూశాడు. తర్వాత నవ్వుతూ 'పెద నాన్నకు ఈ చిన్ని 'పురు' ముద్దు దొరుకుతుందేమోనని చూశాను. కాని 'యువరాజు'గారు మంచి నిద్రలో ఉన్నాం. పడుకోని. నా జీవితంలో ఇదే మొదటి ముద్దు. ఒక మంచి ముహూర్తంలోనే ఆ ముద్దు తీసుకోవాలి'.

నేను అవాక్కయి చూస్తుండిపోయాను. అతని మాటలు విని ఇతను యతేనా? లేక కచుడే యతిరూపంలో వచ్చాడా? అనిపించింది. ఆ ఉన్మత్త యతి, ఇతడేనా? అనిపించింది. ఆ పిచ్చి, ఉన్మాదానికి బదులు ఇలా సంస్కారవంతమైన ఆ మాటతీరు, ఆ స్నేహభావం, ఆ మమకారం ఎక్కడినుంచి ఎలా వచ్చాయి? ఇది చాలా విచిత్రంగా ఉందే? నిర్జనమైన ఎడారిలో సుందరమైన సరోవరం ఎక్కడనుండి ఉద్భవించింది?

యతితోపాటు అతనుండే ఆశ్రమం చేరుకున్నాను. అది అంగీరస ఋషి శిష్యులలో ఒక శిష్యుని ఆశ్రమం. ఆయన శిష్యులంతా ఇలాగే అక్కడక్కడా అడవులలో ఆశ్రమాలు నిర్మించుకొని ఉంటున్నారని అనుకుంటారు.

జీవితం అనుకూల పరిస్థితుల యజమానురాలా? ఈ క్షణంలో మాత్రం నాకు అలాగే అనిపిస్తుంది. దేవయానికి కచుడిచ్చిన బహుమానపు చీర పొరపాటు ఆరోజు నేను ధరించాను. మామూలుగా నిప్పు దానంతటదే ఆరి బూడిదైపోతుంది. కాని దేవయాని మాత్రం దానిని మరింత రగిల్చి భీషణ దావానలాన్నే సృష్టించింది. ఒక రాజకుమార్తెను తనకు దాసీగా చేసుకుంది. మహారాణి ఏ పిచ్చిపని కారణంగానో మహారాజు ఈ దాసి జీవితంలో ప్రవేశించి ఇంత ప్రేమభిక్షపెట్టి, నీ జీవితాంతం ఇదే సరిపెట్టుకో అన్నట్లు వదలి వెళ్ళారు. అంతేకాకుండా ఉన్న ఊరు వదలిపెట్టి రావలసి వచ్చింది. ఈ లోకంలో ఎక్కడా ఆశ్రయం దొరకక నిరాశ్రయురాలిగా ఉండవలసి వచ్చింది ఈ అభాగ్యురాలికి. అలాంటి ఈ దుస్థితిలో ఆశ్రయం లభించింది. అది కూడా ఎవరి వద్ద? ఒక తపస్వి దగ్గర, ఎవరినైతే లోకమంతా పిచ్చివాడని వెలివేసిందో ఆ తపస్వి దగ్గర.

ఫలహారం కానిచ్చిన తరువాత పురుని ఆశ్రమంలో బాగా నిద్రపుచ్చి నేను బయటికి వచ్చాను. యతి కూడా నాతోపాటు బయటకు వచ్చాడు. వచ్చి నాకెదురుగా ఒక రాయిమీద కూర్చున్నాడు. మా మధ్య సంభాషణ ప్రారంభమయింది. ఆ వెన్నెల రాత్రిలో నేను ఎరుపు రంగు చీర కట్టుకుని వుండటంచేత అతనికి స్పష్టంగా కన్పించాను. నేను ఆ బండమీద నుంచి లోయలో పడిపోతానేమో అని ఆదుర్దాగా అతను కేకవేశాడట.

నేను కూడా ఇంతవరకూ జరిగిన విషయమంతా దాచుకోకుండా చెప్పేశాను. కచుడు నన్ను సోదరిగా భావించి నాకు ఎలా ధైర్యం చెప్పాడో/ అతను నన్ను దాసత్వం నుంచి విముక్తి చేయడానికి దేవయానికి ఎంత నచ్చచెప్పాడో, ఆ విషయం తలచుకుంటే నా మనసు ఎంతో సంతృప్తితో నిండిపోయింది. మా ఇద్దరి మధ్య ఎలాంటి రక్తసంబంధం లేకపోయినా ఆ స్నేహభావం, ఆ ప్రేమ, ఊహించనంత మమకారం, అభిమానం గల వ్యక్తి దొరకడం నిజంగా నా అదృష్టం అని భావించి, ఆనందంతో కళ్ళు చెమ్మగిల్లాయి. వెంటనే కళ్ళు తుడుచుకుని కాసేపు చెప్పడం ఆపేశాను.

బహుశా, నా మాటలు విన్న తరువాత యతికి తన గురించి కూడా చెప్పాలనిపించిందేమో! అతను ఎంతో ప్రశాంతంగా చెప్పడం మొదలుపెట్టాడు. తన గురించి చెప్పే కథను ఏ ఒక్క విషయం కూడా దాచకుండా, తను తన గురించే చెప్తుంటున్నాడన్న సంగతి మరచి, ఎవరో మూడవ వ్యక్తి గురించి చెప్తున్నట్టుగా – విశదంగా, ఏమాత్రం దాపరికం లేకుండా చెపుతున్నాడు. అతను అశోకవనం నుంచి పారిపోయేటప్పటికి అతని పరిస్థితి పిచ్చివాడిలాగే వుండేదని, అందుచేతనే అతను ఊరూరా తిరిగేవాడని, కాని (అంగీరస) మహర్షి శిష్యుల ఆశ్రమాలు (ఎక్కడికక్కడే!) వున్నాయి. కచుడు అన్ని ఆశ్రమాలకూ నా గురించి కబురు పంపించాడు – యతి ఎక్కడైనా ఎవరికైనా కన్పిస్తే, అతన్ని భృగుపర్వతానికి పంపించివేయవలసిందని. ఉన్మాదస్థితిలో పట్టుబడ్డ యతిని బుజ్జగించి, నచ్చచెప్పి అంగీరస మహర్షి శిష్యులు కొందరు అతనిని కచుడి దగ్గరకు చేర్చారు. కచుడు, తన రక్తం పంచుకు పుట్టిన సోదరునిగా భావించి అతనికి సేవ చేశాడు.

– సశేషం

20వ పేజీ తరువాయి)

వాళ్ళ దగ్గరికి చేరితే మీ కల్లబొల్లి మాటలకి లోబడి, మీరు అందించే పాతికా పరకలకి లోబడి, ఆశపడి- నెపం నామీదకి తోసి నా ప్రవర్తనని శంకించారు నావాళ్ళు. రెంటికీ చెడిన రేవడినైనాను. ఒంటరివాడినైనాను. పిచ్చిపిచ్చిగా తిరిగాను నా జీవితం అస్తవ్యస్తమైంది. మందలోంచి వేరుపడ్డ గొడ్డులా విలవిలలాడేను. ఇంతటికీ మూలకారణం తీసుకున్న బాధ్యతని త్రికరణ శుద్ధిగా మీరు ఆచరించకపోవడమే.

అతని వాదనకి విస్తుపోయారు ముందు. ఆనక మండిపడ్డారు. ఇక నమ్మను నిన్ను, నా గుమ్మం తొక్కవద్దని శాశించారు అతన్ని.

దాంతో అక్కసుగా వెళ్ళిపోయిన దేవుడమ్మ కేసు వేశాడు కోర్టులో. తన జీవితం నాశనం చేశాడు కాబట్టి పరిహారంగా జీవితం సాఫీగా వెళ్ళేలా ఆయనే తనకి మేలుచేయాలని- అదీ సారాంశం!

దేవుడమ్మ గురించి ఆలోచిస్తుండగా కుక్క సమస్యకి పరిష్కారం దొరికిందాయనకి.

వెన్న కుడిపితే విషం కక్కేదు దేవుడమ్మ! కర్రపుచ్చుకుంటే ఎదురుతిరిగింది కుక్క. రెండూ రివర్స్ కేసులే తన విషయంలో అనుకున్నాడు. దేని సూత్రం దానికి వాడాలి కాని, దాని సూత్రం దీనికి, దీని సూత్రం దానికి వాడితే ఫలితాలు వికటిస్తాయి ఇలాగే. విశ్వాసం కలదాన్ని నిర్లక్ష్యం చేశాడు. విశ్వాసం లేనివాడికోసం లక్ష్యంగా స్వీకరించి పరాభవం పొందాను- అనుకున్నారు.

తెల్లారి....

కుక్కకి పాలన్నం పెట్టారు.

మూడో రోజుకి తలవొగ్గింది అది. బుద్ధి మార్చుకుంది.

మరో వారంకి-

కోర్టులో తిరిగి కేసు వేశాడు దేవుడమ్మ మీద.

కోర్టులో నిలబడే స్తోమత దేవుడమ్మ దగ్గర ఎక్కడవుంది? ఏదో బింకంగా బెదిరింపు కోసం చేశాడు గాని. సిగరెట్టుకి జేబులో చిల్లిగవ్వ తికానా లేనివాడాయె. కిక్కురుమనలేదు. కాళ్ళబేరానికి వచ్చేడు.

ఇప్పుడు మణ్యంగారు పాదులు చేసుకుంటున్నారు. కుక్కగారు కుక్కై కాళ్ళతో మట్టి పెకిలిస్తూ సాయపడుతున్నారు.

సరికొత్త వినాదం ప్రారంభించారాయన.

చర్యకి మందు సరైన ప్రతిచర్యేనంటూ....

హేట్సాఫ్ మణ్యంగారు.